జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 08 | ఆగస్టు | 2025 | పేజీలు: 12

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



2



## స్వర్గీయ విశ్వనాథం గుప్తా సేవలు

# మరువలేనివి

### తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు07(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణానికి చీకటిమర్ల విశ్వనాథం గుప్తా చేసిన సేవలు మరవలేనివని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ చీకటిమర్ల విశ్వనాథం గుప్తా ప్రథమ వర్ధంతి సంస్మరణ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా చీకటిమర్ల విశ్వనాథం గుప్తా చిత్రపటానికి పులామాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఒక మనిషి ఎన్ని రోజులు బ్రతికామన్నది గొప్ప కాదని, వారు చేసిన మంచి ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్‌గా ఆయన చేసిన ..మిగతా 2లో

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను

# 14 లోగా పూర్తి చేయాలి

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**ధారూర్ ఆగస్ట్ 07(ప్రజా జ్యోతి):** ధారూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం నాడు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,సందర్శించారు. వికారాబాద్ జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సు పైలట్ ప్రాజెక్టు క్రింద ధారూర్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడమైనది. అట్టి దరఖాస్తుల పురోగతిని కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సమీక్ష చేసి,పెండింగ్ ..మిగతా 2లో



## సభావాట్ రాజు నాయక్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి): హర్షగూడ మాజీ వార్డు సభ్యుడు సభావాట్ రాజు నాయక్ కి గుండె ఆపరేషన్ కావడంతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి స్వయంగా ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జే.రవి నాయక్,మాజీ కౌన్సిలర్ రవి నాయక్, సప్పిడి రాజు, మున్సిపాలిటీ అధ్యక్షుడు ..మిగతా 2లో

## రాజేంద్రనగర్ నియోజకవర్గం

# అభివృద్ధే లక్ష్యం

### రాజేంద్రనగర్ లో 78 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ రాజేంద్రనగర్ డివిజన్ ..మిగతా 2లో

## స్వర్గీయ విశ్వనాథం గుప్తా సేవలు మరువలేనివి



**మొదటి పేజీ తరువాయి...**

సేవలు మరో 20 సంవత్సరాలు పట్టణ ప్రజలు గుర్తు ఉంటుందన్నారు. తన ప్రాంతానికి మేలు చేయాలనే లక్ష్యంతో ఆయన పని చేశారని అన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో సరస్వతి శిశు మందిర్, ఎస్ఏపి కళాశాల ఏర్పాటులో ఆయన కృషి ఉందన్నారు. శివరాం నగర్ లోని కాలనీ ప్రజలకు పక్క ఇండ్లు కట్టించారని తెలిపారు. విలువలు, క్రమ శిక్షణతో కూడిన నాయకుల్లో విశ్వనాదం గుప్తా ముందు వరుసలో ఉంటారని ,నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు రెడ్యా నాయక్, కిషన్ నాయక్, చందర్ నాయక్, గాయత్రి లక్ష్మణ్, రాం చందర్ రెడ్డి, సురేష్,మాన్ సింగ్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అనంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 14 లోగా పూర్తి చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

రెవెన్యూ సదస్సు దరఖాస్తులు అన్ని ఆగస్టు 14లోగా పూర్తి చేయాలని ఆదేశించడమైనది. కార్యాలయ సిబ్బంది అందరూ అబాస్ యాప్ ద్వారా హాజరును నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు సాజిదా బేగం,నాయబ్ తహసిల్దార్ విజయేందర్, ఆర్ఐ,దేవేందర్ రెడ్డి,స్వప్న, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్లు,రికార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సభావాట్ రాజు నాయక్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి



**మొదటి పేజీ తరువాయి...**

జెల్లల లక్ష్మయ్య, మాజీ వార్డుమెంబర్ రాజు నాయక్,మాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ రాథోడ్,యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్, ఆర్.రమేష్ రాథోడ్,శంకర్ నాయక్, సురేష్ నాయక్,భాస్కర్ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

పరిధిలోని బుద్వేల్, చింతల్ బస్తీలో సిసి రోడ్లు, ప్యాచ్ వర్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గురువారం రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి



చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్, జయప్రకాష్, మహేష్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 07( ప్రజా జ్యోతి):** మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శివా రెడ్డి పేట పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన క్రమంలో భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. వర్షాలతో భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మరమత్తు పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను, వారి కావలసిన





అవసరాలపై అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ , అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి. ప్రకాష్ లు ఉన్నారు.

# పరిగిలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**పరిగి, ఆగష్టు 07 (ప్రజాజ్యోతి) :** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా గురువారం పరిగి నుండి ర్యాలీగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు బయలుదేరారు.పరిగి, పూడూరు మండలాల మాజీ సర్పంచుల, మాజీ వార్డు సభ్యులు, 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ






కాంగ్రెస్ పాలనతో ప్రజలకలో అయోమయ పరిస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాని ఈ ప్రభుత్వం అని అన్నారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవడంతో బిఆర్ఎస్ లో చేరికలు జరుతున్నాయని అన్నారు.




ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరవింద్ రావు, మాజీ ఏయంసి చైర్మన్ ఏ సురేందర్, పరిగి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహ్మెమూద్ అలీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవి కుమార్ మాజీ సర్పంచ్ లు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బుదరపు నిశ్చయ రెడ్డి జన్మదిన వేడుకలు



**మోమిన్ పెట్ ఆగస్ట్ 7 (ప్రజా జ్యోతి)** ఘనంగా బుధారపు నిశ్చయ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు గురువారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిశ్చయ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠ్య పుస్తకాలు పెన్నులు అంగన్వాడి విద్యార్థులకు నోట్ బుక్స్ లు పంపిణీ చేయడంజరిగింది మరియుమండల కేంద్రంలోని హెల్ప్ ఆల్ సొసైటీ హాస్టల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామం మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి నాయకులు మాణే య్య శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రెడ్డి జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు నడిమి దొడ్డి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేందర్ ఉపాధ్యాయులు వీరేశం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మురుగు నీరు నాలాలోకి చేరకుండా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మించాలి

## కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ మరియు శ్రీపురం కాలనీ నుంచి పరిహారపురం లోకి వస్తున్న డ్రైనేజ్ నీళ్లను అరికట్టాలని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత జలమండలి జిఎం బలరాంరాజు మరియు డీజీఎం రాజగోపాల్ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ మరియు సిరిపురం కాలనీ నుంచి డ్రైనేజీ నీళ్లు ఓపెన్ నాలాలో వదలడం వల్ల దిగువనున్న హరిహరపురం లోకి మురుగునీరు చేరి దోమలు,దుర్వాసన, త్రాగే నీరు కలుషితమవుతుందని, పిల్లలకు వ్యాధులు వ్యాపిస్తున్నాయ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇలాగే కొనసాగితే దిగువనున్న పలు కాలనీలు ముంపుకు గురవుతాయని కావున వెంటనే



నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మించి మురుగునీరు నాలాలోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ,హరిహర పురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, శ్రీపురం కాలనీ ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి,నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు సికిందర్ రెడ్డి,సభ్యులు సురేందర్ రెడ్డి మరియు నాయకులు దిలీప్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎంఐపి ఆధ్వర్యంలో రైతులకు స్పింక్లర్ పైపులు అందజేత




**దౌల్తాబాద్ ఆగస్టు, 07(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంఐపి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులకు తుంపరా సేద్యం కింద 30 యూనిట్ల సింక్లర్ పైపులు 90% శాతం సబ్సిడీలో రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎంపీడి ఓ శ్రీనివాస్, హార్టికల్చర్ హెచ్ ఓ సురేందర్ నాథ్, జైన్ కంపెనీ డీలర్ రాజప్ప, మాజీ ఎంపీపీ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగం వీరన్న, రైతులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ఉదయం 5 గంటల నుంచి దోమల నివారణ అవగాహన ర్యాలీ.

**ఈ సదస్సులో పాల్గొన్న ఎంటమాలజీ శానిటైజర్ సిబ్బంది జిహెచ్ఎంసి అధికారులు .**

**నీటిని నిల్వ ఉంచుకోరాదు .**

**ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

**శేర్లింగంపల్లి ఆగస్టు 7 (ప్రజా జ్యోతి )** ప్రతి ఇంటి దగ్గరకు దోమల అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన అధికారులు ఎంటమాలజీ సిబ్బంది శాంటేజియన్ ఇబ్బంది జిహెచ్ఎంసి అధికారులు ఈఎస్ఏ డిసి ఎంహెచ్వో ఈ ఎఫ్ ఎ రవి గోపాల్ స్థానంలో సూపర్వైజర్ ఈరోజు ఉదయం 5 గంటల నుండి డోనీస్ కాలంలో ప్రతి ఒక్క ఇంటిని తిరుగుతూ నిలువ ఉన్న నీటిని



పరిశీలించి ఇంటి యజమానికి దోమలపై అవగాహన కల్పించడం జరిగింది గత వారం నుంచి ప్రతి ఒక్క ఆఫీసర్ ఉదయం 5 గంటల నుండి ప్రతి ఒక్క ఏరియా పైన అవగాహన సదస్సు నిర్వహి ంచడం జరిగింది దోమల వల్ల వచ్చే దోమల వల్ల వచ్చే వ్యాధులు గురించి ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికి అధికారులు స్పష్టంగా చెప్పడం జరిగింది మన ఇంటి పరిశుభ్ర పరిశుద్ధులను మనం జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులు వరకు చెప్పడం జరిగింది ప్రతి ఒక్క ఇంటి యజమానులు వారికి ఎంతో కృతజ్ఞతలు చెప్పడం జరిగింది నిలువ ఉన్న నీటిని



తొలగించుకోవాలని చెప్పడం జరిగింది పనికిరాని వస్తువులను చెత్త బడిలో వేయాలని వారికి స్పష్టంగా చెప్పారు చెప్పడం జరిగింది దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి మా ఇంటికి వచ్చి మాకు తెలీదు విషయాలన్నీ మా దృష్టికి తీసుకొచ్చేందుకు జిహెచ్ఎంసి సిబ్బందులకు కార్మికులకు అధికారులకు మా యొక్క కాలనీ ఇంటింటికి తిరిగి చెప్పడం వలన మేము ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగింది అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

# అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

## పిఏసి చైర్మన్ గాంధీ

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పిలుపుమేరకు వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించేందుకు చేపట్టిన వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మొత్తం పాదయాత్ర చేస్తూ తనిఖీలు చేసి పారిశుధ్య పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,డీసీ గంగాధర్, ఏ ఎం ఓ హెచ్ శ్రీనివాస్ జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ-లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని అన్నారు. పారిశుధ్య పనులు దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు పిఎసి చైర్మన్ గాంధీ సూచించారు.ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి అయిన ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల భద్రత పెంపొందించడంలో భాగంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్‌ను కూడా జీహెచ్ఎంసీ నిర్వహిస్తుందని తెలియచేసారు. ప్రజలు కూడా జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి సహకరించి చెత్తను వీధుల్లోనూ కాలువలోను వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని పిఎసి చైర్మన్ గాంధీ సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. తడిగా ఉన్న కరెంట్ స్తంబాలలో విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉంది కాబట్టి వాటికి దూరంగా ఉండాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఇ.ఇ గోవర్ధన్ గౌడ్, ఎ.ఎం.ఒ.ఎచ్ శ్రీనివాస్, ఎ.సి.పి జిషాణ్, యూ.బి.డి మేనేజర్ మనోహర్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్. దీపాంకర్ పాల్, పి.ఓ రాజశేఖర్, సి.ఓ ముస్తఫా, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, డి.ఇ రమేష్, ఇంజినీరింగ్ విభాగం ఎ.ఇ శ్రావణి, ఎంటమాలజి ఎ.ఇ తేజ, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,యూ.బి.డి సూపర్వైజర్ నాగ రాణి, టి.పీ.ఎస్ మధు, ఎన్.ఎ.సి విశ్వనాథ్, జి.ఎచ్.ఎం.సి విభాగాల సిబ్బంది,నాయకులు జిల్లా గణేష్,కాశినాథ్ యాదవ్,కృష్ణారావు,కట్టా శ్రీనివాస్,బి.వెంకటేష్ గౌడ్,చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, లింగం,సుధాకర్, సత్తయ్య, వెంకట కృష్ణ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇంటి గోడ





**బషీరాబాద్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి** భారీ వర్షానికి కూలిన ఇంటి గోడ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామం నక్క సావిత్రమ్మ భర్త మాదప్పకు చెందిన ఇంటి గోడ గురువారం రోజు కురిసిన భారీ వర్షానికి ఇంటి గోడ కూలిపోవడం జరిగింది ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. వీరిది నిరుపేద కుటుంబం భర్త చనిపోయారు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని నడపడానికి ఇబ్బందిగా ఉంది కాబట్టి వెంటనే ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని నక్క సావిత్రమ్మ కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.4,16,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 12 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కొర్ర శంకర్ నాయక్, సాయి యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పాల్వనూరి దర్శన్ రెడ్డి, ఆకుల బాబు, మల్లేష్, సాయి ముదిరాజ్, నిజాంపేట్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మరియు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్



## కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

## కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆగం

## శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ ధ్వజం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శేరిలింగంపల్లి యువనేత రవీందర్.గురువారం నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు,పార్టీ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పరిస్థితులను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం అని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను అని వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్పితే హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు.కనీసం హైదరాబాద్ జిల్లాకు మంత్రి కూడా లేడు అన్నారు.పేదల కోసం పని చేసిన పార్టీ బీ ఆర్ ఎస్ మాత్రమే అని,కమిషన్ ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారు అని ఆరోపించారు.కెసిఆర్ పై కుట్ర పూరితంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహారిస్తుంది అని మండిపడ్డారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించన నేత కెసిఆర్ అని కొనియాడారు.రానుంది బీఆర్ఎస్ ప్రభుత్వంమే నని ధీమా వ్యక్తం చేశారు.

# కట్ట మైసమ్మ తల్లి బోనాలు మరియు నాగ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి నాగ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవ మరియు శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.లిఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు వెంబడి బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య సర్గారి బీమ్, సత్తిరెడ్డి, వెంకటేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, సాయి ముదిరాజ్, బాలకృష్ణ, అంతమొల్ల కిట్టు, గడిలా బాబు, గడీలా రవి, శ్రీకాంత్, తలారి సాయి, రవి రాజ్, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం కార్యకర్తలను బలి చేయకండి

## మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏది

### అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి)** వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం కార్యకర్తలను బలి చేయకండి అని మహేశ్వరం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని మండల బిజెపి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అదనంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఎంపీ లాడ్స్ ద్వారా మహేశ్వరం, కందుకూరు మండలాలకి 1కోటి 25 లక్షలలి నిధులను కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చొరవతో రాచులూరు నుండి పటేల్ గూడ వరకు అలాగే కొంగరకలాన్ నుండి మీరాన్ పెట్ వరకు దాదాపుగా 62 కోట్ల రూపాయలు రోడ్ల కోసం కేటాయించి పనులను పూర్తి చేయబోతున్నామని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే ఇక్కడి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు మాత్రం కుర్చీల కోసం కొట్లాడుతున్నారని.తమ వ్యక్తిగత రాజకీయ కక్షల కోసం ఈ ప్రాంత కార్యకర్తలను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో కోటి 52 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మరియు ఎంపీ లాడ్స్ నిధులను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు బిజెపికి గ్రామాలలో ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఆ నిధులను మంజూరు చేయకుండా ఆపి ఉంచారని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీలు కూడా అభివృద్ధిపై ధ్యాస పెట్టాలని, అలాగే అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై స్పందించాలని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు పంతు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రావణ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు రఘుపతి గౌడ్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, పరమేష్, జంగయ్య, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, చింటూ, బూత్ అధ్యక్షులు సత్యం, శివ, రాఘవేందర్, రాజు నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# తల్లి పాలే పిల్లలకు శ్రేయస్కరం..!




**నందిగామ, ఆగస్ట్ 07(ప్రజాజ్యోతి):** తల్లి పాలే పిల్లలకి శ్రేయస్కరం అని కొత్తూర్ ఐ సి డి ఎస్ సూపర్ వైసర్ రేవతి అన్నారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్నర్వ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వార్షికోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళలకు తల్లి పాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

# ఫలించిన గ్రామ యువకుల కృషి

## తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి సైన్స్ టీచర్ కేటాయింపు




**మహేశ్వరం, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న సైన్స్ టీచర్ బదిలిపైనా ఇతర పాఠశాలకి వెళ్ళటంతో,గత కొన్ని నెలలుగా పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ యువకులు కటికెల.యాదగిరి తన మిత్ర బృందంతో కలిసి గత సోమవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, డి ఈ ఓ సుశీందర్ దృష్టికి తీసుకెళ్ళటం జరిగింది. విద్యార్థుల సమస్యని పరిగణలోకి తీసుకున్న అధికారులు స్పందించి తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి సైన్స్ టీచర్ ని కేటాయించటం జరిగింది.తుమ్మలూరు గ్రామ యువకుల విన్నతికి స్పందించి సైన్స్ టీచర్ ని కేటాయించినందుకు అడిషనల్ కలెక్టర్ కి, జిల్లా విద్య శాఖ అధికారి గారికి గ్రామ యువకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా విక్కీస్ డాన్స్ క్లబ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో విక్కీస్ డ్యాన్స్ క్లబ్ ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన హయత్ నగర్ వివీర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్( ఎండి ) నక్క రంజిత్ గౌడ్, విక్కీస్ డ్యాన్స్ క్లబ్ నిర్వాహకులు విక్కీతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నక్క రంజిత్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత యువతి యువకులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ డ్యాన్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నేడు నాట్య రంగంలో ఎందరో శిక్షణ పొంది ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించి పలు అవార్డులు సంపాదించి పేరు సంపాదించిన సందర్భాలు ఉన్నాయన్నారు. నృత్య సృష్టిలో సంక్లిష్టమైన మానసిక కార్యకలాపాలు ఉంటాయని, డ్యాన్స్ అనేది మానవ శరీరాన్ని ఒక భౌతిక వాహకంగా కలిగి ఉన్న ఒక స్వేచ్ఛ నృత్య కదలిక అన్నారు. పలు విభిన్న రీతుల్లో శిక్షణ పొందేందుకు నిర్వాహకులు అనుభవజ్ఞులైన డ్యాన్స్ మాస్టర్ లతో శిక్షణ అందిస్తున్నారన్నారు.ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రాయకల్ గ్రామ మహిళా సంక్షేమానికి

# 4.33 లక్షల రుణం మంజూరు



**షాద్ నగర్,ఆగస్టు 07(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామ మహిళా సంఘాల సంక్షేమం కోసం రూ 4,33000 వేలు మంజూరు అయ్యాయని,మాజీ ఎంపీటీసి అరుణ వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల అనాలోచిత వైఖరి..కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మార్పు స్పష్టంగా కనిపిసోుందని తెలియజేశారు. మహిళా సంఘాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందిస్తూ, వాటి అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ 5 లక్షలు మంజూరు చేస్తుంది అని తెలియజేశారు. ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు నేరుగా జమ చేయబడతాయని పేర్కొన్నారు.గత ఏడాది మహిళా సంఘాలకు రూ. 119 కోట్లు విడుదల చేయడం జరిగింది అని వివరించారు.ఇంటి యజమానిగా మహిళ ఉంటే, ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ నాయకత్వంలో ఎన్నికల హామీలను వరుసగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమ పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మహిళల అభివృద్ధి కోసం మరిన్ని పథకాలను తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ రుణాల మంజూరుతో రాయికల్ గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధికి బలమైన మద్దతు లభించనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి వనస్థలిపురం పరిధిలోని సాహెబ్ నగర్ లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో పాఠశాలలో 250 మెడిసినల్ చెట్ల మొక్కలను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ కసనా నాయక్ హాజరై చెట్ల మొక్కలను నాటడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పరిసరాలను కాపాడుకోవాలంటే చెట్లను పెంచుకోవాలని ఈ యొక్క మెడిసినల్ మొక్కల వల్ల పర్యావరణం మరియు పాఠశాల లో చక్కటి గాలి కూడా స్వచ్ఛంగా తయారవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి దినేష్ మరియు పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, బీజేవైఎంఅధ్యక్షులు సురేష్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల యొక్క నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులు ఎకో క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం

**ఇందిరమ్మ కమిటీ 19 డివిజన్ కో ఆర్డినేటర్ లక్ష్మి శెట్టి మనోహర్**





మహేశ్వరం, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో కార్పొరేషన్ 19 వా డివిజన్ లోని సాయి నగర్ ఫేస్ 2 రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఇంటి నంబర్ 13-187 కృష్ణ ఇంటి నుండి 15-86/13 సంతోష్ కుమార్ ఇంటి వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. బడంగ్పేట్ మున్సిపల్ ఏ ఈ హరీష్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మీ శెట్టి మనోహర్, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ భాను ప్రసాద్,సత్యనారాయణ, ఉమాజీ, నరేందర్, మహేందర్ కుమార్, అడ్వకేట్ లక్ష్మీకాంత్, యూత్ కాంగ్రెస్ గిరి రాఘవేందర్, వేణు పోలెయ్య,మాజీ కార్పొరేటర్ శ్రీశైలం చారి, బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు వేయడం జరిగింది.

## కమ్యూనిజాన్ని అంతం చేయడం
# బిజెపి ఆర్ఎస్ఎస్ తరం కాదు



**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**

**సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి**

**చేవెళ్లలో రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ**

చేవెళ్ల ఆగస్టు 07(ప్రజా జ్యోతి): దేశంలో కమ్యూనిజాని అంతం చేయడం బిజెపి ఆర్ఎస్ఎస్ తరం కాదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై పార్టీ నాయకులతో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల విజయవ ంతానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున కృషి చేయా లని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19 నుంచి చేవెళ్ల 22 వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా పరిధిలో కుత్బుల్లాపూర్ లో జరుగుతాయని తెలిపారు. సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభల లో ప్రజా సమస్యలు రాజకీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలపై సమగ్రంగా చర్చ చేసి విధివిధానాలను రూపొందించడం జరుగుత ుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ తో మావోయి స్టులను మొత్తం తుడ ముట్టించడానికి కుట్ర చేస్తుందని 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. కమ్యూనిజంని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదని అది ఒక సైదాంతిక సిద్ధాంతమని కమ్యూనిజం ప్రజల కష్టాల్లో నుండి పుట్టిందని దాన్ని చంపడం బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు సాధ్యం కాదని తెలిపారు.ఈ మహాసభకు రంగారెడ్డి జిల్లా నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# హిందువులు భక్తితోపాటు ఐక్యతతో ఉండాలి

**నందమూరి నగర్ పోచమ్మ ఆలయం లో అన్నదానము .చేస్తున్న పాండు యాదవ్ .**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . ఆగస్టు . 7 .( ప్రజా జ్యోతి ). హిందువులు తమ భక్తి ని చాటుకుంటూ ఒకరికి ఒకరు సహాయపడుతూ ఐక్యతతో ఉండాలని కంటోన్మెంట్ బోర్ ఆరవ వర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ అన్నారు . ఇటీవల జరిగిన బోనాల జాతరను పురస్కరించుకుని భక్తులు బోనాలను సమర్పించి అమ్మవారికి ఒడిబి య్యం సమర్పించుకుని తమ మొక్కులను చెల్లించు కున్నారు అమ్మవారి ఒడి బియ్యం తో అన్నదానం అనేది ఒక పుణ్యకార్యం గా భావిస్తారు. ఇది భక్తులు తమ భక్తిని, దైవభక్తిని చాటుకోవడానికి మరియు పుణ్యం సంపాదించడానికి చేసే ఒక మార్గం. ఈ ఆచారం ద్వారా, భక్తులు తమకు కలిగిన సంపదను ఇతరులతో పంచుకోవడం ద్వారా, దేవుని ఆశీస్సులు పొందుతారు అని నమ్ముతారు ఈ నేపథ్యం లో భక్తుల నమ్మకాన్ని ఆచరణలో పెట్టడానికి ఒడి బియ్యం తో అన్నదాన కార్యక్రమాన్ని గురువారం బోయినపల్లి నందమూరినగర్ లోని పోచమ్మ ఆలయం లో నిరవహించారు ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండుయాదవ్ ముఖ్య తిధిగా ఫల్గుణి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .



ఈ కార్యక్రమం లో భీమేష్ , నరేష్ , విఠల్, బల్ రెడ్డి , వెంకటేష్ , శ్రీనివాస్ , పద్మ , భాగ్యమ్మ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు .

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు

# పేదింటి ఆడబిడ్డలకు వరం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ లో 48 కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 48 కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను గురు వారం శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మా రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ లతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ₹500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు.

ఈ కకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ దవనాకర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడాల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నాయకులు మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, జహంగీర్ ఖాన్, అజయ్, ఆయిల్ కుమార్, శ్రీనివాస్ గౌడ్,దండు ఇస్త్రారి, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, మురళి యాదవ్, రవి నాయక్, నీళ్ల శ్రీధర్ గౌడ్, అశోక్ ,శ్రీశైలం, నరేష్ గౌడ్, మల్లికార్జున్, ప్రభాకర్ గౌడ్, మహేందర్, మహేష్, ఆనంద్, అంజద్ ఖాన్, తాజ్ బాబా, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, సారిక, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7(ప్రజా జ్యోతి)** (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బౌరంపేట్ వాసులు - దుడ్డు నర్సింగ్ రావు - రూ. 30,000/- , 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వేపల్లి పద్మ రూ. 60,000/- , బాచుపల్లి వాసులు పద్మజ డిక్కల రూ. 60,000/- , 132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డి రూ. 60,000/- , బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ రూ. 20,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** డిఎస్ఆర్ గ్రూప్ మద్దతుగల లగ్జరీ రియల్ ఎస్టేట్ గమ్యం నగరంలోని ద వరల్డ్ ఎక్స్పీరియన్స్ కేంద్రంలో గురువారం అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఫ్యాషన్ అభిమానుల కోసం ఇక్కడ సంస్కృతి, వాణిజ్యం క్యూరేటెడ్ జీవనశైలిని ప్రతిబింబించేలా ప్రత్యేకమైన అజియో లక్సే ప్రివి షోకేస్‌ను నిర్వహించింది. వీటిలో బొట్టెగా వెనెటా, వెర్సాస్, బ్యూటీ స్టూడియోలు, సెల్ఫ్ పోర్ట్రెయిట్, జిమ్మీ చూ, డిస్క్వారెడ్ 2, బెనెడెట్టా బ్రజ్జిచెస్, కల్ట్ గియా పామ్ ఏంజెల్స్-ఒకే రూఫ్ కింద ఇక్కడ ఏర్పాటు చేశారు. ద వరల్డ్ లో ఇది అర్ధవంతమైన సహకారాలు, ఒక రకమైన అనుభవాల ద్వారా పట్టణ లగ్జరీని పునర్నిర్వచించటానికి ప్రసిద్ధి చెందింది. ఐకానిక్ ఆర్కిటెక్చర్, ఒక శక్తివంతమైన సెంట్రల్ ప్లాజా, కళ, ఫ్యాషన్, ఆహారం, రూపకల్పన కోసం అంకితమైన మండలాలతో, ఈ స్థలం హస్తకళ, ఆవిష్కరణ, సంస్కృతిని జరుపుకునే డైనమిక్ కాన్వాస్‌గా పనిచేస్తుంది. అనుభవజ్ఞులైన ఫ్యాషన్-క్యూరీ దుకాణదారుల కోసం, ఈవెంట్ గ్లోబల్ స్టైల్‌లో అత్యుత్తమమైన కార్యక్రమంగా దీన్ని తీర్చిదిద్దారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 07, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ మాజీ సర్పంచ్ సాలి లక్ష్మణ్ నాయక్ కి కాలికి ఆపరేషన్ కావడంతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి స్వయంగా ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జే.రవి నాయక్, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, సప్పిడి రాజు, మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు రాజు నాయక్,మాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ రాథోడ్,యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్,ఆర్.రమేష్ రాథోడ్,శంకర్ నాయక్,సురేష్ నాయక్,భాస్కర్ నాయక్,జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్





ఘట్ కేసర్ ఆగస్ట్ 7 (ప్రజా జ్యోతి)మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి అన్నోజిగూడ వికలాంగుల కాలనీ పార్కులో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు రిమాండుకు తరలించారు పోలీసులు, కాగా నిందితులైన వెల్లర్ ప్రభు కుమార్ అలియాస్ ప్రవీణ్ మరియు అహ్మద్ అనే వ్యక్తి నుండి 40 గ్రాముల గంజాయి, ఓ ద్విచక్ర వాహనం, ఓ చరవాణి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు, కాగా నిందితులు ఈ గంజాయిని హైదరాబాద్ ధూల్పేటా ప్రాంతం నుండి తీసుకొచ్చి నగర శివారు ప్రాంతాల్లో అమ్ముతున్నట్లు సమాచారం, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

## 6వ వార్డులో భూగర్బ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) 6వ వార్డులో కుమ్మరిగుట్ట తాడ్బండ్ హనుమాన్ దేవాలయం నుండి టెంపుల్ రాక్ ఎనక్లేవ్ వరకు10లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో భూగర్బ డ్రైనేజ్ నిర్మాణ పనులను బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు డ్రైనేజ్ పనులు పూర్తి కాగానే సిమెంట్ రోడ్ నిర్మాణ పనులను చేపడతామని, అదేవిదంగా రాబోయే రోజుల్లో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని అభివృధి కార్యక్రమాలు చేపడతామని,ప్రజల సమస్యలను వేగంగా గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్,నాయకులు ముర్గేషన్,శ్రవణ్ కుమార్,రవీందర్ రెడ్డి,బాణాల శ్రీనివాస్ రెడ్డి,ఉమేష్ జైన్,జైరాం,సంతోష్,సత్యం పంతులు బస్తీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకునేందుకు కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి) 129 - సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరి జ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్విని యోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో మహిళ కిడ్నాప్ కలకలం

**మహిళను కిడ్నాప్ చేసుకుని వెళు తుండగా రోడ్డు ప్రమాదం**

**పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**శంషాబాద్ పోలీస్ స్టేషన్లో ముగ్గురిపై కిడ్నాప్ కేసు నమోదు**





రాజేంద్రనగర్,ఆగష్టు 07 (ప్రజా జ్యోతి) ఓ మహిళను కారులో కిడ్నాప్ చేసుకొని వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగి కిడ్నాప్ కేసు బట్టబయలైన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా



చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొడకల్లా పద్మజ,తన భర్త బుచ్చయ్యకు మతిస ్థిమితం సరిగా ఉండడం లేదని శంషాబాద్ మండలం మల్కారంలోని ఆశాజ్యోతి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుంది. అయితే గత 5వ తేదీన మధ్యాహ్నం సమయంలో భర్తకు బట్టలు ఇవ్వడానికి మల్కారంలోని ఆశాజ్యోతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్తకు ఇచ్చేందుకు వచ్చింది. అనంతరం భర్తకు పండ్లు తీసుకొచ్చేందుకు వెళ్లేందుకు బయటకు వచ్చిన సమయంలో ఆలూరు గ్రామానికి చెందిన కమ్మేట విజయ్, వెంకటేష్, సాయి ముగ్గురు కలిసి ఇటిగ కారు (%ు+ 07 జీజు% 8196) కారులో బలవంతంగా ఆమెను కిడ్నాప్ చేసి తీసుకెళ్తుండగా ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించక వారంతా ఆమెపై దాడి చేసి బెదిరించారని అన్నారు. మరోసారి ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ కూడా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న మరో కారును ఇటిక కారు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో పద్మజకు, కిడ్నాప్ చేసిన విజయ్ వెంకటేష్ సాయి లకు తీవ్ర గాయాలు కావడంతో ఆర్జీఐఏ పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో మహిళను కిడ్నాప్ చేసిన విజయ్, సాయి, వెంకటేష్ లపై కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగస్టు 7న ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం




కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల కేంద్రం లో రాసమల్ల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూగుండె జబ్బులు ఉన్న చిన్నపిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయాలని పోరాటం ఫలితం వల్లే ఆరోగ్యశ్రీ పథకం అందరికీ ఉచితంగా ఆపరేషన్ చేయాలని ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఉద్యమం పోరాటం ఫలితం వలనే సాధించడం జరిగినది.. ఆరోగ్యశ్రీ పథకం వల్లనే ఈరోజు ప్రతి ఒక్క పేద కుటుంబం లో ఎంత పెద్ద జబ్బు చేసిన కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకునే స్థాయికి ఏది అంటే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పోరాట ఫలమే అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ బీసీ రజక సంఘం నాయకులు మురళి దోర్నాల వెంకటేష్ పద్మశాలి మహేష్ నర్సింగరావు సరూప నాగమణి శివ శంకర్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడి నియామకం

**నియామకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడి**



ఖైరతాబాద్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జీసీటిఏటీ) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను దేశవ్యాప్తంగా పూర్తిగా అందుబాటు-లోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, అప్పటి నుండి హైదరాబాద్ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది.

ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. అప్పటి నుంచి ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి ప్రాక్టీస్‌ను కొనసాగిస్తున్నారు.

# నిధులు మంజూరైన పునర్నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం

**నాణ్యత లోపంతో నాసిరకంగా పునర్నిర్మాణ పనులు**

**మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పరిస్థితి**

**రూ. 50 లక్షలు మంజూరైనా నాసిరకమైన పనులు**

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న పలువురు ప్రజలు**





**యాచారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** ప్రజోపయోగార్థం ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వ భవనాలు క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటున్న క్రమంలో మంజూరు చేసిన పునర్నిర్మాణ పనుల్ని మరింత పటిష్టం చేయడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. పూజించడం పూజారి వంతే అయినా కరుణించడమన్నది దేవత వరమే అన్న చందంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిస్థితి మారింది. గతంలో ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలం అయిపోయిందన్న నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన భవనాల రిపేరు, విద్యుత్ సౌకర్యం కల్పన ఇతర మెరుగైన మౌలిక వసతుల కోసం కలెక్టర్ ఆసుపత్రిని సందర్శించి శిథిలమైన వాటి పునర్నిర్మాణం కోసం మైనర్ మరమ్మతుల కోసమై రూ. 50 లక్షలు మంజూరు చేశారు. పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో మెరుగైన పనులకు బదులుగా నాసిరకం పనులు మాత్రమే దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో రూ. 50 లక్షలతో ఏ పనులు చేపట్టారో తెలియని పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు నిర్వహిస్తూ పునర్నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆసుపత్రికి వచ్చే వారి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవల కోసం వస్తున్న కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పునర్నిర్మాణ పనులకు మంజూరైన నిధులు విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

ఈ విషయమై మీడియా వివరణ కోరగా.. మీడియాకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని అధికారులంతా కాంట్రాక్టర్ల చేతుల్లోనే ఉన్నారని కాంట్రాక్టర్ సమాధానం సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని దాటవేశారు. పునర్నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు సదరు కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చేవారు, పలువురు ప్రజలు డిమాండ్ చేశారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా సక్రామ్ బాధ్యతలు



**బాలానగర్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పోలీస్ స్టేషన్లకు నూతన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా బి. సక్రామ్ బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన పోలీసు అధికారి అయిన సక్రామ్, గతంలో ఈ స్థానంలో ఉన్న డిఐ నాగిరెడ్డి సీఐడీకి బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. బుధవారం సక్రామ్ తన విధులను ప్రారంభించారు. సక్రామ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా స్టేషన్ లోని నేరాల నివారణ కార్యకలాపాలను, కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తారు. పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దకాలంగా పోలీసు శాఖలో పనిచేస్తున్న సక్రామ్, ఇంతకు ముందు నార్సింగ్గి, కేపీహెచ్బీ, చౌదరిగూడెం, రాయదుర్గం వంటి కీలక పోలీస్ స్టేషన్లలో సబ్ – ఇన్స్పెక్టర్ గా పనిచేశారు. తన సుదీర్ఘ అనుభవంతో బాలానగర్ పరిధిలో నేరాలను అరికట్టి, ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని సక్రామ్ తెలిపారు.

## కార్పొరేటర్ సతీష్ గౌడ్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**బాలానగర్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం ఈశ్వరి విశ్వవిద్యాలయం బాలానగర్ శాఖ బ్రహ్మకుమారీలు రాఖీ పండుగ తోబుట్టువుల మధ్య ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తాయని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు బ్రహ్మకుమారి మాధవి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గుప్తా పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సుమారు 65 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో పరిశీలించారు. అదేవిధంగా పూర్తి స్థాయిలో బస్తీలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దాదాపు బస్తి మొత్తం సుమారు 10 కనెక్టింగ్ రోడ్లు నడుస్తున్న, సిసి రోడ్డులను పనులను స్వయంగా కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపలి లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని త్వరగా పనులను పూర్తిచేయాలని అధికారులకు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నరసింహమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, నాయకులు బుచ్చిరెడ్డి, అవినాష్, బొల్లా రామకృష్ణ, రాజ్ కుమార్,నరసింహారెడ్డి, పాండు, మల్లికార్జున్, రాజు, వర్ధన్ రెడ్డి, సతీ జగన్, సారంగ, వెంకటేష్, ప్రవీణ్ కృష్ణారెడ్డి, శ్రీకాంత్ శంకర్ రెడ్డి, పోలిశెట్టి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి**



**మహేశ్వరం, ఆగష్టు 07,(ప్రజా జ్యోతి)** తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి అన్నారు. వర్షాలు రానున్న రెండు రోజులవరకు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులు, వృద్దులు, చిన్నపిల్లలు అలాగే గర్భిణీ స్త్రీలు విద్యుత్ స్తంభాలకు, తీగలకు మీటర్లకు దూరంగా ఉండలని అన్నారు. అలానే వర్షాలు ఎడతెరిపిగా కురుస్తున్నందున తగిన జాగ్రత్తలు పాటించగలరని కోరారు.

# సైబరాబాద్ సిపి ఆదేశాలమేర ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్

**ప్రయోగాత్మకంగా**

**బాలానగర్ పిఎస్‌లో అమలు**



**బాలానగర్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి)** :సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయోవృద్ధులు, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.

# సురక్షితమైన భద్రత కోసమే నిఘా నేత్రాల ఏర్పాటు

**ఏసీపి కేపీవీ రాజు**

**తక్కల్లపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభం**



**యాచారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో భద్రత, సురక్షితమే ప్రధాన ధ్యేయంగా నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఏసీపి కేపీవి రాజు అన్నారు. మండల పరిధిలోని తక్కల్లపల్లిలో మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఏసీపీ, సిఐ నందీశ్వర్ రెడ్డి పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు నిఘా నేత్రాలు కీలకంగా ఉపయోగపడతాయన్నారు. కోర్టులకు సాక్షాదారాలు సమర్పించాల్సిన సమయంలో సీసీ కెమెరాల దృశ్యాలు ప్రధాన భూమికను పోషిస్తాయన్నారు. గ్రామాల్లోని ప్రధానమైన కూడళ్లలో ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత మరింత సురక్షితమన్నారు. ప్రజల భద్రతనే ప్రధాన ధ్యేయంగా సీసీ కెమెరాల పాత్రను గుర్తించి నాయకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు ఎస్సై మధు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ నిధులు విడుదల చేయాలి

**మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి**



**చేవెళ్ల ఆగస్ట్ 07(ప్రజా జ్యోతి):** గత 20 నెలలుగా మండల పరిషత్ పెండింగ్ నిధులను విడుదల చేయాలని మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీలు పెండింగ్ నిధులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పామేన గ్రామంలో మూడున్నర లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేశానని తెలిపారు. పూర్తయిన పనులను అధికారులు పరిశీలించి మెజర్మెంట్ బుక్ పూర్తి చేశారన్నారు. అప్పుచేసి గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించామని నిధులు మంజూరు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న బిల్లులు చెల్లింపులు నిర్లక్ష్య వహిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని లేని పక్షంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కుంట్లూరు రోడ్డులో ఘనంగా ది ఫిట్ నేషన్ హైదరాబాద్ జిమ్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని మదర్ డైరీ సమీపంలో కొలను శివారెడ్డి నగర్ లో గురువారం ది ఫిట్ నేషన్ హైదరాబాద్ జిమ్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ది ఫిట్ నేషన్ హైదరాబాద్ జిమ్ నిర్వాహకులు టి.అవినాష్ రెడ్డి తన మాతృమూర్తి టి.సునీత చే జ్యోతి ప్రజ్వలన గావించి రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా టి.సునీత మాట్లాడుతూ హయత్ నగర్ కుంట్లూరు పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం తన కుమారుడు అవినాష్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిమ్ లు శరీరానికి వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆమె అన్నారు. అనంతరం ది ఫిట్ నేషన్ హైదరాబాద్ నిర్వాపకులు టి. అవినాష్ రెడ్డి మాట్లాడుతూ తాము మొదటి బ్రాంచ్ కొత్తపేటలో ప్రారంభించడం




జరిగిందని, అది సక్సెస్ ఫుల్ గా కొనసాగుతుండడంతో ఇప్పుడు రెండవ బ్రాంచ్ ఇక్కడ ప్రారంభిస్తున్నామన్నారు. జిమ్,జుంబా, క్రాస్ ఫిట్, యోగ అన్ని వసతులతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిమ్ ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్స్ అందించడం జరుగుతుందని, హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా ఇలాంటి ఆఫర్స్ కనిపించవు అన్నారు.ఒక్కసారి తమ జిమ్ కు వచ్చి పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేటి పరుగుల జీవితంలో మానవుడు మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నాడని, మానసిక ఒత్తిళ్ళ నుండి బయటపడేందుకు యోగ అద్భుత సాధనమన్నారు. తమ వద్ద అనుభవం కలిగిన ట్రైనర్స్ ఉన్నారన్నారు.తమ వద్ద బయోమెట్రిక్ పద్ధతి ఉన్నదని, కస్టమర్లు గంట లేదా రెండు గంటలు మాత్రమే ఉండాలని నిబంధన తమ వద్ద లేదన్నారు. జిమ్ కు వచ్చే కష్టమర్లు ఎన్నిసార్లు అయినా రావచ్చును అన్నారు. హయత్ నగర్ ప్రాంతంలో తొలిసారిగా సెంట్రలైజ్ ఏసి సౌకర్యం ఉన్న జిమ్ తమదన్నారు.తాము అందించే సౌకర్యాలను తెలుసుకోవాలంటే కస్టమర్లు స్వయంగా విచ్చేసి పరిశీలించుకోవచ్చు అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**16వ డివిజన్ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**







**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 16వ డివిజన్ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(జిఎస్ టిఎటి) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను దేశ వ్యాప్తంగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. బలమైన, సమర్థవంతమైన జీఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గడంతో పాటు, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం కూడా పెరుగుతుంది. ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం ద్వారా, జీఎస్టీకి సంబంధించిన వివాదాలను మరింత వేగంగా, నైపుణ్యంతో, తక్కువ భారం కలిగించే విధంగా పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది త్వరగా కేసుల పరిష్కారానికి, ఉన్నత న్యాయస్థానాలలో కేసుల సంఖ్య తగ్గడానికి, ఒక స్థిరమైన పన్నుల వాతావరణానికి దారితీస్తుంది. వివాదాలు సకాలంలో, నిష్పక్షపాతంగా పరిష్కరించ బడతాయని వ్యాపారులకు నమ్మకం కలిగినప్పుడు, వారు మరింత ఆత్మవిశ్వాసంతో పనిచేయగలుగుతారు. ఇది మొత్తం పన్నుల వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తుంది.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిసి సెల్‌ను ప్రారంభించనున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్



**రాజేంద్రనగర్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బిసి సెల్ ను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని పిజేటిఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు .రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిసి సెల్ కార్యాలయాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభిస్తారు. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సెల్ తరహాలో యూజిసి మార్గదర్శకాలను అనుసరించి బిసి సెల్ ను ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించిందని వైస్ ఛాన్సలర్ వివరించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర బిసి ఉద్యోగులు, విశ్వవిద్యాలయంలో చదువుతోన్న బిసి విద్యార్థుల సంక్షేమం కోసం ఈ సెల్ పని చేయనుందని చెప్పారు. విద్యా, ఉద్యోగాలలో బిసిల వాటాను సక్రమంగా పాటిం చేలా చూడటం, వాటా ప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం, ప్రవేశాలలో కచ్చితంగా బిసి రిజర్వేషన్లు అమలయ్యేలా ఈ విభాగం పర్యవేక్షించనుంద న్నారు. నూతనంగా ఏర్పాటైన బిసి సెల్ కు ప్రొఫెసర్ స్థాయి అధికారి దామోదర రాజుని ఆఫీసర్ ఇన్ ఇన్చార్జిగా నియమిస్తూ విశ్వవిద్యాలయం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం లోని కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాల యాల్లో ఇదివరకే బిసి సెల్ ఏర్పాటు చేశారని, అదే తరహాలో జయశంకర్ విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగిందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.

శుక్రవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులు, ఉద్యోగులతోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చేపట్టే ప్రవేశాలు, నియామకాలు, పదోన్నతులలో సామాజిక న్యాయం ను పాటించేందుకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు

**భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**


**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**




**మహేశ్వరం, ఆగస్టు 07,(ప్రజా జ్యోతి)** అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వచ్చే 2 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని వాహనదారులు అప్రమత్తంగా ఉండండి రోడ్లపై నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని చిన్న పిల్లలు మరియు వృద్ధులు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని విద్యుత్ స్తంభాలు తాకకండి, తడిచిన వైర్లు, ఛార్జింగ్ పాయింట్లకు దూరంగా ఉండండలని మ్యాన్‌హోల్స్ మూతలు ఎట్టి పరిస్థితుల్లోనూ తీయకండి అని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇల్లు వస్తుంది

**అనుకున్న కానీ నిరు పేద నైనా నాకు ఏది ఇందిరమ్మ ఇల్లు?**





**మొయినాబాద్ ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు వార్డులో ఇండ్లు ఉన్నవారికి ఇల్లు ఇచ్చారు.ఇల్లు లేని వారు కనబడలేదా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాల ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకం తీసుకురావడం జరిగింది. కానీ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు గ్రామంలో మాత్రం ఇష్టానుసారంగా ఇండ్లు బిల్డింగులు ఉన్న వారికే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.అధికారులకు పేదప్రజ గ్రామంలో ఇల్లు లేని వృద్దులు ఇల్లు లేని వారు కనబడలేదా...? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని అనుకున్నాము కానీ అంతా గందరగోళంగా ఉంది. మాకు న్యాయం జరగడం లేదు. ఇండ్లు ఉన్న వారికి ఇల్లు ఇచ్చి ఇల్లు లేని వారు కనబడలేదా అధికారులు వచ్చి ఇంటికి కావలసిన డీటెయిల్స్ తీసుకొని వెళ్లారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు కూలిపో వడంతో వృద్ధురాలు అధికారుల దగ్గరికి వెళ్లి అప్లికేషన్ కూడా పెట్టుకోవడం జరిగింది. అయినా ఇప్పటివరకు ఎవ్వరు వచ్చి నా బాధ పట్టించుకున్న నాథుడు లేదు.ఇప్పటికైనా మీ మీడియా ద్వారా నైనా అధికారులకు వచ్చి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బాధితురాలు విజయమ్మ ప్రభుత్వాన్ని కోరారు,

# భక్తితోపాటు ఐక్యత కలిగి ఉండాలి



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** హిందువులు తమ భక్తితో మెలుగుతు ఐక్యత కలిగి ఉండాలని కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ పిలుపునిచ్చారు.బోనాల జాతర సందర్భంగా భక్తులు బోనాల మొక్కులు తీర్చుకొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. అమ్మవారి ఒడిబియ్యంతో అన్నదానం ఒక పుణ్యకార్యంగా భావిస్తారని,ఈ సందర్భంగా భక్తులు తమ భక్తిని,దైవభక్తిని చాటుకోవడానికి,పుణ్యం పొందడానికి చేసే ఒక మంచి మార్గం అని ఆయన అన్నారు.ఈ ఆచారంతో భక్తులు తమకు కలిగిన సంపదను ఇతరులతో పంచుకోవడం వలన దేవుని ఆశీస్సులు పొందుతారని నమ్మకం ఎంతో ప్రాచుర్యం పొందిందని ఆయన అన్నారు.అందుకే భక్తుల నమ్మకాన్ని ఆచరణలో పెట్టడానికి ఒడిబియ్యంతో అన్నదాన కార్యక్రమాన్ని గురువారం బోయిన పల్లి నందమూరినగర్ లోని పోచమ్మ ఆలయంలో నిరవహించి నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీమేష్,నరేష్, విఠల్,బాల్ రెడ్డి,వెంకటేష్,శ్రీనివాస్, పద్మ, భాగ్యమ్మ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎక్కడైనా ఇబ్బంది ఉంటే మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 18005997575 ని సంప్రదించాలి**

**మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**

**రాజేంద్రనగర్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ ప్రజలు రాగల రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రాకుండా ఉండాల న్నారు. వాహనాల మీద వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని చెట్ల కింద వాహనాలను నిలపకూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు ఇతర విద్యుత్ పరికరాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లొద్దని హెచ్చరించారు.ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎవరికైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టోల్ ఫ్రీ నెంబర్ 18005997575 నెంబర్ను సంప్రదించాలని అన్నారు.

# క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి



తిరుమలగిరి సికింద్రాబాద్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సనత్ నగర్ నియోజక వర్గ క్రిస్టియన్ మైనార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలోని క్రిస్టియన్ లకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.అందరు ఐక్యంగా ఉండాలని,ఎమైనా సమస్య లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా డివిజన్ ల వారిగా కమిటీలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని అనేక చర్చిలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.తన నియోజక వర్గ అభివృద్ధి నిధుల నుండి బోయగూడ బరేల్ గ్రౌండ్, గ్రేవ్ యార్డ్ అభివృద్ధికి 3కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు నిలిపివేశారని ,తాను అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చిన తర్వాత తిరిగి పనులను ప్రారంభించి నట్లు వివరించారు.నూతన కమిటీ నియోజకవర్గ పరిధిలోని పేద క్రిస్టియన్ లకు అండగా నిలవాలని కోరారు.ప్రతి సంవత్సరం క్రిస్టియన్ లు జరుపుకునే అల్ఫోన్స్ డే కు వచ్చే వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు తాను చేస్తున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని గ్రేవ్ యార్డ్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.క్రిస్టియన్ లు ఎంతో గొప్పగా జరుపుకునే క్రిస్మస్ పండుగను ఈ సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి జయరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పాల్,సభ్యులు విలియం,ప్రణయ్, సునీల్,దేవదాస్, జయ,సురేష్ మనోహర్,సామ్ సన్, పరమానందం తదితరులు పాల్గొన్నారు.

# కలివి వనం" సందేశాత్మక సినిమా





## చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి

## చేవెళ్ల కేజిఆర్ గార్డెన్ లో కలివి వనం మూవీ సాంగ్ ఆవిష్కరణ

చేవెళ్ల ఆగస్టు 07( ప్రజా జ్యోతి):-

"కలివి వనం" సినిమా ఒక మంచి సామాజిక సందేశాత్మక సినిమా అని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో "కలివి వనం" సినిమా రెండవ సాంగ్ ఫ్రీ రిలీజ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి పాల్గొన్నారు. కలివి వనం మూవీ కి రాజ్ నరేంద్ర దర్శకత్వం వహించగా చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి, షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరించారు. లేడీ ఓరియంటల్, రూపొందించిన సినిమాలో నాగ దుర్గ, ప్రత్యేక పాత్ర పోషించగా పామేన గ్రామానికి చెందిన బిత్తిరి సత్తి (అలియాస్ రవి) ప్రత్యేక పాత్రలో అలరించనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "కలివి వనం" సినిమా మంచి సందేశాత్మక సినిమా అని, అడవులు, నదులు, పర్యావరణ వ్యవస్థను రక్షించడం ప్రతి ఒక్కరి ప్రాధమిక బాధ్యత అనేది ఈ సినిమా ఉద్దేశం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల స్పృహను కలిగి ఉండాలని అన్నారు. కుటుంబం, స్నేహం,సామూహిక స్పృహ వంటి భావనలతో పాటు ప్రేరణాత్మకమైన



సినిమాను తీసినందుకు డైరెక్టర్ రాజ్ నరేంద్ర, ను అభినందించారు. చేవెళ్ల ప్రాంతం నుంచి, అతి చిన్న వయసులో కలివి వనం సినిమాకు ప్రొడ్యూసర్ గా సేవలందించిన మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లను ప్రశంసించారు. భవిష్యత్తులో మరెన్నో మంచి సినిమాలు నిర్మించాలని వారు ఆకాంక్షించారు. కలివివనం సినిమాను చూసిన ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అన్నారు.

సినిమా విడుదల రోజు ప్రతి ఒక్కరు చూసి కలివి వనం సినిమాను ఆదరించాలని డైరెక్టర్, నిర్మాతలు కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, కలివివనం సినిమా ప్రధాన పాత్ర దారుడు గాంధీ చేవెళ్ల మండల యువజన మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ సినిమా బృందం, వివేకానంద కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 20 వరకు కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయండి



## తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కేసులో జిహెచ్‌ఎంసికి హైకోర్ట్ గడువు

హైదరాబాద్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) : తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ దాఖలు చేసిన కేసును హైకోర్టు న్యాయమూర్తి బి.విజయసేన్ రెడ్డి సమక్షంలో లిస్ట్ చేశారు. ప్రకాష్ ఆర్ట్స్ న్యాయవాది అనిల్ కుమార్ మరియు జిహెచ్‌ఎంసికి ప్రభుత్వ న్యాయవాది మధుసూధన్ రెడ్డి కోర్టుకు హాజరై, తమ కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయడానికి రెండు వారాల పొడిగింపును కోరారు. అయితే, మిగిలిన ప్రతివాదులు హాజరు కాలేదు. అందుకు న్యాయమూర్తి కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయడానికి 20 ఆగస్టు 2025 వరకు సమయం ఇచ్చారు. నేల స్థాయి నుండి 15 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్‌లను ఏర్పాటు చేసే హక్కుకు సంబంధించి 209 దీర్ఘకాలంగా నమోదైన ఏజెన్సీలు, 53 పిటిషనర్ ఏజెన్సీలకు న్యాయం కోరుతూ తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ జూలై 9న హైకోర్టును ఆశ్రయించారు.ప్రస్తుతం, జిహెచ్‌ఎంసికి 15 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్‌లను నిర్వహించడానికి ఎంపిక చేసిన 3 ఏజెన్సీలను మాత్రమే ఎటువంటి పరిమితులు లేకుండా అనుమతిస్తోంది. ఇది 2020లో జారీ చేయబడిన జిఓ నెం.68 యొక్క స్పష్టమైన ఉల్లంఘన. ఒక సంఘంగా 209 పాత రిజిస్టర్డ్ ఏజెన్సీలు, 53 పిటిషనర్ ఏజెన్సీలతో సహా అన్ని అర్హత కలిగిన ఏజెన్సీలకు 15 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్‌లను అనుమతించడానికి తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ న్యాయం చేయమని హైకోర్టు ను ఆశ్రయించారు. అందుకు జిహెచ్‌ఎంసి, ఎంఏ అండ్ యూడి, హెచ్‌ఎంఆర్‌ఎల్, హైడ్రా, ఎల్ అండ్ టి, ప్రకాష్ ఆర్ట్స్, ఆర్ఎ.ల్.కే కన్స్ ట్రక్షన్స్(లీడ్ స్పేస్), నవనిర్మాణ్ అసోసియేట్స్ నోటీసులు జారీ చేసింది. కావాలని జిహెచ్‌ఎంసి ఇంకా తన ప్రతిస్పందనను సిద్ధం చేయలేదని, ఉద్దేశపూర్వకంగా ఈ విషయాన్ని ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ పేర్కొంది.